శరవేగంగా బ్రిడ్జి నిర్మాణ పనులు

- ఇందూ కళాశాల వద్ద రోడ్డుకు ఒకవైపు పూర్తయిన పనులు
- నెలరోజుల్లో వంతెన నిర్మాణం పూర్తిచేస్తామంటున్న అధికారులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



శేరిగూడ సమీపంలో హైదరాబాద్- సాగర్ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి

ఇబ్రహీంపట్నం: హైదరాబాద్–ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిలోని శేరిగూడ సమీపంలోని శ్రీ ఇందు కళాశాల వద్ద బ్రిడ్జి(వంతెన) నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండి అలుగుపారడంతో ఈ వంతెన కడుతున్న ప్రాంతంలో నీరు రోడ్డుపై పారడంతో రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. సుమారు 45 సంవత్సరాల అనంతరం చెరువు మత్తడి దూకి వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగడంతో ఇందూ కళాశాల వద్ద గల ప్రధాన రహదారిలోని కల్వర్టు పైపులు కొట్టుకుపోయాయి. రోడ్డుపై వరదనీరు నిలిచింది. దీంతో రోడ్డులోని డివైడర్లను తొలగించి రోడ్డుపై నిలిచిన నీటితో పాటు వరద నీరు సాఫీగా వెళ్లేవిధంగా చేశారు. గత వానాకాలంలో సుమారు నెలరోజుల పాటు వరద నీటి ప్రవాహం కొనసాగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బ్రిడ్జి నిర్మాణానికై ఎమ్మెల్యే పట్టు..

కాగా పెద్దచెరువు 39–40 ఫీట్ల మధ్యలో ఉన్నప్పుడు మత్తడి దూకుతుంది. ప్రస్తుతం చెరువులో 36 ఫీట్ల మేర నీరు ఉంది. గతేడాదిలాగే వర్షాలు కురిస్తే వచ్చిన నీరు వచ్చినట్లే మత్తడి దూకి వరద నీరు రోడ్డుపై ప్రవహించే అవకాశం ఉంది. ఈ విషయమై దృష్టి సారించిన స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అక్కడ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులతో నిరంతరం మాట్లాడారు. ఆయన వినతుల మేరకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.4.84 కోట్ల నిధులు మంజూరు చేసింది. బ్రిడ్జి పనుల నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఇందూ కళాశాల నుంచి ఇబ్రహీంపట్నం వచ్చే ఒక్కసైడ్ దారిలో బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టి బ్రిడ్జి స్లాబ్ వరకు పూర్తిచేశారు. ఆయా పనులు శరవేగంగా సాగుతున్నాయి. మరో నెలరోజుల్లో రెండోవైపు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ వర్షాకాలంలో రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో అధికారులున్నారు. అందుకు తగ్గట్టుగా పనుల్లో పురోగతి కనిపిస్తుంది. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే..



గతంలో హైదరాబాద్–సాగర్ రహదారిపై గుంతలు పడితే తట్టెడు మట్టి పోయలేని పరిస్థితులు ఉండేవి. ఎమ్మెల్యే మంచిరెడ్డి సారథ్యంలో గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలోని రోడ్ల విస్తరణతోపాటు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా శేరిగూడ వద్ద గల బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంతో మాట్లాడి రూ.4.84 కోట్ల నిధులు మంజూరు చేయించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి.

– సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నేతలు రమేష్, శ్రీను, పిట్టల మహేష్, మరికొంత మంది.. ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి నేతలు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు జంగారెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని కర్కల్‌పహడ్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ 8మంది బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. వాస్‌దేవ్‌పూర్ గ్రామానికి చెందిన కోంటికి రూ.లక్ష, రావిచేడ్ గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డికి రూ.22 వేలు, సాయితేజకు రూ.28 వేలు, సాలార్‌పూర్ గ్రామానికి చెందిన దేశిరాంకు రూ.42 వేలు, సరోజకు రూ.16వేలు, శశికళకు రూ.26 వేలు, కడియాతండాకు చెందిన లలితకు రూ.45 వేలు, మౌనికకు రూ.49 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ నాగమణి, తులసీరాంనాయక్, పూజ, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, నాయకులు వెంకోబా, ఎల్లాగౌడ్, దేవానాయక్ ఉన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

క్లుప్తంగా

పాత బ్రాహ్మణపల్లిని మాడ్గులలోనే ఉంచాలి

ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఆమనగల్లు: మాడ్గుల మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామాన్ని నూతనంగా ఏర్పాటు చేసే ఇర్విన్ మండలంలో కలపకుండా మాడ్గుల మండలంలోనే ఉంచాలని పాత బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య కోరారు. హైదరాబాద్‌లో సోమవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందించారు. తమ గ్రామాన్ని మాడ్గుల మండలంలోనే ఉంచాలని.. ఇర్విన్ గ్రామంలో కలిపితే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వారు వివరించారు.

ఎంపీ లక్ష్మణ్‌కు సన్మానం



లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.లక్ష్మణ్‌కు బీజేపీ నేతలు సోమవారం జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌తో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ నేతలు సత్యనారాయణ, శ్రీశైలం, గణేశ్, బాలునాయక్, రాఘవేంద్ర, శ్రీను, పోచన్న, సురేష్, దాసు, మహేందర్ తదితరులు లక్ష్మణ్ నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించారు. బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైద్యులకు సన్మానం



వైద్యులను సన్మానించిన లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో సోమవారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు డాక్టర్ పరీక్షిత్ నరేందర్, నాగరాజు, మంజులాదేవి, విజయలక్ష్మి, చంద్రశేఖర్, డి.విజయలక్ష్మిను లయన్స్‌క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

సద్గురు రాంరావ్ వర్ధంతి



పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

కడ్తాల్: గిరిజనుల అభ్యున్నతికి సద్గురు రాంరావ్ చేసిన సేవలు మరువలేనివని గిరిజన నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో సద్గుర్ రాంరావ్ మహరాజ్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ తులసీరాంనాయక్, నాయకులు రెడ్యానాయక్, రాందాస్, హీరాసింగ్, మైసిగండి గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తహసీల్ కార్యాలయం ఎదుట టీఎస్‌ఎస్‌ఎఫ్ ధర్నా

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీఎస్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. టీఎస్‌ఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు వెంటనే పుస్తకాలు, డ్రెస్సులను పంపిణీ చేయాలని, నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ జ్యోతికి అందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎస్‌ఎఫ్ నాయకులు శ్రీధర్, కుమార్‌గౌడ్, నరేశ్‌యాదవ్, శివ, శేఖర్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, మణికంఠ, సురేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

‘యువ సమ్మేళనానికి తరలిరండి’

యాచారం: ఇబ్రహీంపట్నంలో బుధవారం జరిగే బీఆర్‌ఎస్ యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ సమ్మేళనానికి మండలంలోని 24 గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత కదిలి రావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే యువతకు న్యాయం..

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నంలో బుధవారం నిర్వహించనున్న యువ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి కోరారు. సోమవారం మన్నెగూడలో ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేది బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. యువత బీఆర్‌ఎస్‌తోనే ఉన్నారన్నారు. నాయకులు విజయానంద రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కృష్ణ, సంపతీశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కార్తీక్, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు చెల్లించండి

సీఐటీయూ

మంచాల: పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ పథకం బిల్లులు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు గ్యార పాండు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచాల మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కొన్ని వారాల నుంచి ఉపాధి హామీ కూలీలకు కూలీ డబ్బులు రావడం లేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కూలీలకు సంబంధించిన డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, చంద్రయ్య, పాండు, భాస్కర్, పార్వతాలు, స్వామి, ప్రహ్లాద్, ప్రవీణ్, జంగయ్య, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చెన్నారెడ్డిగూడలో నిరసన తెలుపుతున్న కూలీలు

‘గిరిజన హామీలను నెరవేర్చాలి’

కడ్తాల్: రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సేవాలాల్ సేన నాయకులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ తిరుపతిరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గిరిజనబంధు, గిరిజన బీమా ఇవ్వాలని, ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని, అర్హులైన గిరిజనులకు గృహలక్ష్మి పథకం కింద రూ.10 లక్షలు అందించాలని, నూతనంగా ఏర్పడిన గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి, ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. లేని పక్షంలో గిరిజనులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షుడు నరేశ్‌నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌నాయక్, నాయకులు లక్ష్మన్‌నాయక్, మనోహర్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలో పలకల అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని ముక్తమాధారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం పలకలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు ప్రభుత్వం నాణ్యమైన ఆహారం, విద్యా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పవన్, దర్శన్ లడ్డా, సురేశ్, నవాజ్, హజీబాబా, జహంగీర్ ఉన్నారు.

ఆరుట్లలో బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం

మంచాల: మండల పరిధిలోని ఆరుట్లలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ నిర్వహించారు. మండల ఇన్‌చార్జి విస్తారాక్ (పుదుచ్చేరి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి) శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కేంద్రంలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లచ్చిరెడ్డి, వింజమూరి వెంకట్‌రెడ్డి, జంగయ్య గౌడ్, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇర్విన్ మండల ఏర్పాటుపై హర్షం

ఆమనగల్లు: ఇర్విన్ మండలం ఏర్పాటు చేయడం పట్ల ఇర్విన్ మండల సాధనా సమితి నాయకులు బొడ్డు శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇర్విన్ మండల ఏర్పాటు ప్రకటనతో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను బొడ్డు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువకులు.. అల్లాజీ, శివ, కమలేశ్, యాదగిరి, కిరణ్, రాకేశ్, రాము, కొండల్, ఉదయ్, శ్రీను, శ్రీశైలం, నర్సింహ, అంజన్, విక్రం పాల్గొన్నారు.

వైభవంగా మండల పూజలు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో సోమవారం మండల పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ జరిపి మండలం పూర్తైన సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి క్షీరాభిషేకం, చక్కెర పానకంతో అభిషేకం, పసుపు, కుంకుమ, జలాభిషేకం నిర్వహించారు. జెడ్పీటీసీ వెంకటేశ్ దంపతులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్ లలిత, జ్యోతయ్య. శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు



ఆమనగల్లు: సాయిబాబా దేవాలయంలో..



కడ్తాల్: గురుపౌర్ణమి వేడుకలో భక్తులు

కడ్తాల్: మండల కేంద్రంలోని షిరిడీ సాయి ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామూహిక సాయి వ్రతాలు నిర్వహించారు.ఆంజనేయులు, రాము, శ్యాం, రామకృష్ణ, నర్సింహ, రాజు, పూజారులు మధుసూదన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక రామదూత ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు.

ద్వారకా షిరిడీ ఆలయంలో..

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని శ్రీ ద్వారకా షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సత్యనారాయణశర్మ, వంశీ క్రిష్ణ, నిర్వాహకులు పాల్గొన్నారు.

కొంగరకలాన్‌లో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌లో సోమవారం సద్గురు సాయినాథుని సన్నిధి చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లేష్, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

భక్తులతో ఆలయాలు కిటకిట..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో గురు పౌర్ణమి ఉత్సవాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఖానాపూర్ సమీపంలోని సత్యనారాయణ గుట్టపై గల సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. మూడు రోజులపాటు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు వేణుగోపాల్‌రావు, శ్రీరమ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

టీటీడీ ఆధ్వర్యంలో..

యాచారం: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కుర్మిద్దలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని సత్యనారాయణ స్వామి దేవాలయంలో వ్రతాలు నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి రాజేష్‌కుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పూజారి రాజేశ్వర్‌శర్మ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు

జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణాభివృద్ధికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో త్వరలో వివిధ ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు, కళాశాలలు ఏర్పాటు చేయనున్నామని ఆమె చెప్పారు. సోమవారం ఆమనగల్లులో ఆమె మాట్లాడుతూ.. జిల్లాల పునర్విభజన అనంతరం ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలు రంగారెడ్డి జిల్లాలో కలిసిన నేపథ్యంలో వివిధ ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు అందుబాటులో లేక ఇబ్బందులు కలిగాయని చెప్పారు. దీంతో ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. ఇప్పటికే ఆమనగల్లులో కోర్టు, వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయాలు ఏర్పాటయ్యాయని ఆమె వివరించారు. త్వరలో పోలీసు శాఖ ఏసీపీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు కానున్నాయని ఆమె వివరించారు. నాయకులుపత్యానాయక్, రామకృష్ణ, రాములు, సయ్యద్ ఖలీల్, సత్యం, సాయిలు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులు



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

- మండలంలో 958 మందికి పని కల్పించిన అధికారులు
- ఏప్రిల్‌లో కోటి ఎనిమిది లక్షల పనులు పూర్తి

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలో ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న పనులతో గ్రామీణ నిరుద్యోగులు ఉపాధిని పొందుతున్నారు. మండలంలో గత ఏప్రిల్‌లో ఉపాధి హామీ పనులు మొదలవ్వగా ఇప్పటివరకు కోటి ఎనిమిది లక్షల రూపాయల పనులు పూర్తిచేశారు. మండలంలోని అనాజ్‌పూర్, మజీద్‌పూర్,బాటసింగారం, గుంతపల్లి, జాఫర్‌గూడ, పిగ్లీపూర్, అబ్దుల్లాపూర్, కవాడిపల్లి, బాచారం, బండరావిరాల, చినరావిరాల గ్రామాల్లో పనులు జోరందుకున్నాయని అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 958 మంది ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఉపాధి పనుల్లో భాగంగా నర్సరీల పెంపకం, ఫాం పాండ్‌ల ఏర్పాటు (నీటి నిల్వ గుంటలు), గుట్టల చుట్టూ కందకాల తవ్వకం, ఫీడర్ ఛానల్ల పూడికతీత, భూమి చదును, చెరువుల్లో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయి.

కూలీలకు సౌకర్యాలు కల్పిస్తున్నాం



ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. తాగు నీటి సౌకర్యం, ఎండా–వానల నుంచి రక్షణ కల్పిస్తున్నాం. వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి పనులు కల్పిస్తాం. నిర్ణీత సమయంలోపు కూలీ డబ్బులు చెల్లిస్తున్నాం. వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తాం.

– కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్, అబ్దుల్లాపూర్‌మెట్టు

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

- డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి
- రూ.4వేల పింఛన్ హామీపై హర్షం
- పలుచోట్ల రాహుల్ గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం



కడ్తాల్: రాహుల్‌గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా లబ్ధిదారులకు రూ.4వేల పింఛన్ అందజేస్తామని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఖమ్మంలో జరిగిన జనగర్జన సభ విజయంతం అయ్యిందంటూ కాంగ్రెస్ నాయకులు సోమవారం కడ్తాల్‌లో రాహుల్‌గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ చేయూతలో భాగంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ వర్కర్స్, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, ఫైలేరియా, డయాలసిస్ పేషెంట్లకు కాంగ్రెస్ గ్యారంటీ–చేయూత పథకం కింద ప్రతీనెల రూ.4వేల పింఛన్ అందజేస్తామన్నారు. కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, నాయకులు రాంచందర్‌నాయక్, మల్లేశ్‌గౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

తలకొండపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లు నెలకి రూ.4,000 అందజేస్తామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తలకొండపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఆసరా పథకాన్ని చేయూతగా మార్చి ప్రతినెలా పెన్షన్ అందజేస్తామన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో పూర్వ వైభవం రానుందని.. చల్లా వంశీచంద్‌రెడ్డి నాయకత్వంలో కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, కిసాన్‌సెల్ నాయకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం..

ఆమనగల్లు: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. ఖమ్మం జనగర్జన సభలో రాహుల్ గాంధీ పింఛన్ పెంపుదలపై ఇచ్చిన హామీపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, సాజిద్, షఫీ, ప్రసాద్, రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.